ప్రతి అక్షరం ప్రజాహితం
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
సంపుటి - 02 సంచిక -286 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 27 ఆగస్టు 2025

## మారుతున్న కాలానుగుణంగా
# బ్యాంకర్లు మారాలి




### రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి

**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి,**ఆగస్టు 26 ఆంధ్ర ప్రగతి** రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం..మిగతాది 2లో...

## క్లీన్ ఎనర్జీలో భారత్
# సరికొత్త శకం..

- ఇక మనమే గ్లోబల్ హబ్: ప్రధాని మోదీ
- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. 2లో...



## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

**న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని : సుప్రీంకోర్టువ్యాఖ్య**

**మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం**

**అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని**



2లో.

## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

**అవినీతి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు**

**సెప్టెంబర్ 8 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు**



2లో.

## వాన్ పిక్ కు హైకోర్టులో
# ఎదురుదెబ్బ..
## పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు

అమరావతి,**ఆగస్టు 26 ఆంధ్ర ప్రగతి**
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వాన్ పిక్ కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ మేరకు జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరు కూడా ఉంది. దీనిపై వాన్ పిక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది.మిగతాది 2లో...




ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

**అమరావతి,ఆగస్టు 26 ఆంధ్ర ప్రగతి**
ఫైర్ సేఫ్టీ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈరోజు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆయన కోర్టు ముందు హాజరుకాగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంజయ్ సీఐడీ చీఫ్‌గా పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం ఫైర్ సేఫ్టీ పరికరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో, ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై రూ.1.19 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయగా, సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఇవాళ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.

## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

**(మొదటి పేజి తరువాయి)**
సీబీఐ ఛార్జ్ షీట్ నుంచి తమ ప్రాజెక్టు పేరును తొలగించాలని పిటిషన్ దాఖలు చేసింది. 2022 జులైలో ఈ పిటిషన్ ను హైకోర్టు అనుమతిస్తూ సీబీఐకి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. వాన్ పిక్ పిటిషన్ ను మరోసారి పరిశీలించాలంటూ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ సూచనల మేరకు తాజాగా మంగళవారం సదరు పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. వాన్ పిక్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ పిటిషన్ ను కొట్టివేసింది.

## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది.జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం "తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం" అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది.ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..
## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అమల్లోకి టారిఫ్‌లు

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు అమల్లో ఉండగా.. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం అదనపు సుంకాలను మోపింది. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి అదనంగా 25 శాతం టారిఫ్‌లు విధిస్తూ.. ఆగస్టు 6న ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 14329పై ట్రంప్ సంతకం చేశారు. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో వెల్లడించింది. అమెరికా చర్యలు, అధిక సుంకాలను ఎదుర్కోవడంలో మోడీ సర్కార్ తీవ్ర విఫలమైనట్లు స్పష్టమవుతోంది. ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలే భారీగా ఉండగా.. మరో 25 శాతం పెంచడంతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధిక సుంకాలతో టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, తోలు వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. అధిక సుంకాల నుంచి ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం వంటి రంగాలు మినహాయించబడ్డాయి. అధిక టారిఫ్‌ల వల్ల జీడీపీపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇది ఉద్యోగాల కల్పనను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని.. ముఖ్యంగా ఎగుమతి హబ్‌లలోఉద్యోగ రేట్ తీవ్రంగా తగ్గనుందని విశ్లేషిస్తున్నారు. టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు 20-30 శాతం తగ్గొచ్చని నిపుణులు, ఏజెన్సీలు అంచనా వేశాయి. ఈ పరిణామాలు కార్పొరేట్ ఆదాయాలు, బ్యాంకులు, ఐటి కంపెనీలపై ఒత్తిడి పెంచనున్నాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో విత్త లోటు పెరగనుంది.
భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) ఇటీవల పేర్కొంది. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదని ఆ వర్గాల్లో కలవరం నెలకొంది. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..




ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు.భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మారుతున్న కాలానుగుణంగా
# బ్యాంకర్లు మారాలి






**(మొదటి పేజీ తరువాయి)** జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రొటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. " నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ



నిశబ్దంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.
రాహుల్ పోరాటానికి బాసటగా సీఎం రేవంత్‌రెడ్డి..ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు చక్కని అవకాశాలు.

### వర్కింగ్ క్యాపిటల్ ద్వారా యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం.

### సులభతర ప్రభుత్వ అనుమతులకు త్వరితగతిన చర్యలు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 26:**
జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై యువ పారిశ్రామికవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు చేయూతను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం యువ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే పెట్టుబడి సాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా సులభతరంగా పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం హార్టికల్చర్, పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూలు, పండ్ల మొక్కల పెంపకం ఎక్కువ




శాతం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారుగా 33 శాతం అటవీ ప్రాంతం ఉండగా, 1/3 వంతూ సాగు భూమి ఉండగా, అందులో ఎక్కువ శాతం వరి, జొన్న తదితర పంటలను పెద్ద ఎత్తున సాగు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల సోనా బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా పశు సంపద కూడా జిల్లాలో సమృద్ధిగా ఉందన్నారు. జిల్లాలోని బనగానపల్లె, డోన్ ప్రాంతాల్లో 90 శాతం సున్నపు రాయి పరిశ్రమలతో పాటు 10 శాతం ఇనుప ఖనిజం లవణాలు ఉండడం వల్ల మైనింగ్ కార్యకలాపాలు నిర్వహణకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి పెరుగుదలకు గాను వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల ద్వారా 42 శాతం, సేవా రంగాలకు 39 శాతం, పరిశ్రమల పరంగా 19 శాతం ద్వారా సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ఉత్సాహవంతులైన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు. సదరు సంస్థల ఏర్పాటుకు బ్యాంకర్స్ వైపు నుండి కూడా పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు.
కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కార్మిక శాఖ సహాయక కమీషనర్ బషీరునిస్సా బేగం, కాలుష్య నియంత్రణ సంస్థ ఈఈ కిషోర్ రెడ్డి, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**
నంద్యాల టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం నందు నంద్యాల పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఆర్టీసీ కడప జోన్ ఛైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ.. ఎంపిక క్రమంలో త్రిసభ్య కమిటీ ముందు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వెల్లడించారని , ఆశావహులు సైతం తమకు ఆసక్తి గల పార్టీ పదవులపై త్రిసభ్య సభ్య కమిటీ ముందు తెలియజేశారని , అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసినవారికి పార్టీ పదవుల్లో అధిష్టానం పెద్దపీట వేస్తుంది మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి , బుడ్డా రాజశేఖర్ రెడ్డి , గౌరు చరితా రెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మరియు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, పార్టీ ప్రతినిధులు హాజరవ్వడం జరిగింది.

# 44 ఏళ్ల వయసులో టీచర్ గా ఉద్యోగం పొందిన లక్ష్మీనారాయణ.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 26:**
పట్టుదల ఉంటే వయసుతో సంబంధం లేకుండా అనుకున్నది సాధించవచ్చని నిరూపించారు లక్ష్మీనారాయణ. సిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లెకు చెందిన ఈయన 44 ఏళ్ల వయసులో, చివరి ప్రయత్నంలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. మెగా డీఎస్సీలో భాగంగా విడుదలైన ఫలితాల్లో ఆయన రెండు విభాగాల్లో ఉద్యోగాలకు అర్హత సాధించారు.

### పాత విద్యార్థులు.. కొత్త దారులు..

2005 నుంచి 2016 వరకు వీరారెడ్డిపల్లెలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో హిందీ టీచర్గా పనిచేశారు లక్ష్మీనారాయణ. ఆయన వద్ద చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా, సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వారి విజయాలు చూసి ప్రేరణ పొందిన లక్ష్మీనారాయణ, తాను కూడా ప్రభుత్వ టీచర్గా స్థిరపడాలని కలలు కన్నారు. అయితే, అనేక ప్రయత్నాలు చేసినా విజయం దక్కలేదు.



### వయసుతో పోరాటం..

ఈసారి ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో లక్ష్మీనారాయణ తీవ్రంగా శ్రమించారు. ఓసీ కేటగిరీలో ఎక్కువ మార్కులు సాధించాల్సిన అవసరం ఉండటంతో, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రాత్రింబవళ్లు కష్టపడి చదువుకున్నారు. ఇది చివరి అవకాశం కావడంతో, తన సర్వశక్తులూ ఒడ్డి శ్రమించారు. చివరికి ఆయన కృషి ఫలించింది. టీజీటీ హిందీ విభాగంలో 76.31 మార్కులతో 45వ జోనల్ ర్యాంకు, ఎస్ఏ హిందీ విభాగంలో 69.31 మార్కులతో 65వ జిల్లా ర్యాంకు సాధించి రెండు ఉద్యోగాలకు అర్హత సాధించారు.

### కుటుంబానికి అండగా..

ప్రస్తుతం ఎల్ఐసీ ఏజెంట్గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ భార్య కూడా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కంటున్న కల ఈరోజు నిజం కావడంతో ఆయన కుటుంబంలో సంతోషం వెల్లివిరిసింది. కష్టానికి వయసు అడ్డుకాదని, పట్టుదలే విజయానికి మెట్టు అని లక్ష్మీనారాయణ నిరూపించారు.

# మంత్రి ఫరూక్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ గణేష్ మహోత్సవ కేంద్రసమితి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:** బుధవారం 27వ తేదీ గణేష్ విగ్రహ ప్రతిష్టకు మరియు 31 ఆదివారం సామూహిక విగ్రహ నిమజ్జనోత్సవము కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన శ్రీ గణేష్ మహోత్సవ కేంద్రసమితి సభ్యులు. ఈ సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన గణేష్ ఉత్సవ ఫోటోలను మంత్రి ఫరూక్ కు చూపించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. 27 నుంచి 31 వరకు జరుగు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జాగ్రత్తగా జరుపుకోవాలని అన్నారు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర కమిటీ సభ్యులు నెలవాటి అమర్నాథ్, చలం బాబు, అలవాల సత్యనారాయణ, శంకర్, సాయిరాం, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ దగ్గర నంద్యాల స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ హోటల్ నిర్వాహకులు గంగిశెట్టి దీపక్ కుమార్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయిన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. అనంతరం నంద్యాల స్మార్ట్ సిటీ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల స్మార్ట్ సిటీ సభ్యులు షాహిన్ , బంటి మరియు కౌన్సిలర్లు కండే శ్యాంసుందర్ లాల్ , నాగార్జున, మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్, నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, కామిని మల్లికార్జున, జోసఫ్, గాలి చంద్రశేఖర్, ఇసుక చాంద్, గుల్లి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు.

### జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన రెడ్డి.

### సర్వ విఘ్నాలు తొలగి జిల్లా సమగ్రంగా అభివృద్ధి కావాలి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**





నంద్యాల, ఆగస్టు 26: సర్వ విఘ్నాలను తొలగించి.. సకల శుభాలను ప్రసాదించే ఆ మహా గణపతి... జిల్లా ప్రజలందరికీ పరిపూర్ణమైన ఆయుఃరారోగ్యాలను, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని... ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు జిల్లాపై ఎల్లవేళలా ఉండాలని.. జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ నెల 27న బుధవారం "వినాయక చవితి" పర్వదినం సందర్భంగా జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, జేసిలు జిల్లా ప్రజలకు హృదయ పూర్వకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ వినాయక చవితి పర్వదినం ప్రతి ఒక్కరికి అత్యంత ఇష్టమైన భక్తి పూర్వకమైన పండుగ. ఆ మహాగణాధిపతి ప్రతి ఒక్కరి విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని.. జిల్లా ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో నంద్యాల జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

# రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా అమ్మాలి..!



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 26:**యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది తహశీల్దార్ రమాదేవి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని గఫారియా, దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రసాయనిక, ఎరువులు, పురుగు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ గోడౌన్ లో ఉన్న స్టాకు కు, స్టాక్ రిజిస్టర్ లో ఉన్న స్టాకు కు సమానంగా ఉండాలన్నారు. ఎవరైనా యూరియా, ఇతర ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే ఈసీ యాక్ట్ 1955 ప్రకారం 6%ఖ% కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమతులు లేని ఎరువులు మరియు పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. గోడౌన్లలో నిలువలు ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో జేజి బాబు, బసాపురం వీఆర్వో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దారి దోపిడీ దొంగల ముఠా అరెస్టు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**
నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నపురం కొండలలో దాగి ఉన్న అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైనవారు చెంచు దాసరి అంకన్న, బాపట్ల సత్య హరిచంద్రుడు, బాపట్ల చిన్న ఉసేని, చెంచు దాసరి జమ్ములు. వీరు 2016 నుంచి నంద్యాల, కర్నూలు, ప్రకాశం, సత్యసాయి, అన్నమయ్య, గుంటూరు జిల్లాల్లో వరుసగా దోపిడీలు, దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కకుండా కొండల్లో తలదాచుకున్నారు.వారి వద్ద నుంచి 11 తులాలు బంగారం, 21 తులాలు వెండి, ?10,100 నగదు, రెండు బైక్లు, 4 పిడిబాకులు, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన సొత్తు మొత్తం విలువ 10.85 లక్షలు.ఈ ఆపరేషన్లో పాణ్యం పోలీసులతో పాటు సీసీ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. రికవరీలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ జావళి అల్ఫోన్స్ అభినందించి నగదు రివార్డులు అందజేశారు.



## బేడా బుడగజంగాలను ఎస్సి జాబితాలో చేర్చండి.

**బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడు.**

**అంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు కు వినతిపత్రం అందజేస్తున్న బేడా బుడగజంగాలు.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 26:** అసెంబ్లి సమావేశాలలో బేడా బుడగ జంగాలను ఎస్సి జాబితాలో చేర్చాలి అని గత 5 నెలల క్రితం ఆమోదించిన రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆఫీస్ నందు నిలిచిపోవడం జరిగిందని తెలియజేసిన బేడ బుడగ జంగాలు,త్వరలో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఢిల్లీకి తీసుకొని వెళ్లి కేంద్ర మంత్రి అమిత్ షా మరియు రాజేంద్ర నాథ్ సింగ్ ని కల్పిస్తానని బేడ బుడగ జంగాలకు హామీ ఇచ్చిన డిప్యూటీ స్పీకర్,కులానికి సాదృశ్యాలు అయినా తాంబూర,గుమ్మెట తో స్పీకర్ ముందు తమ వృత్తిని ప్రదర్శించిన బేడ బుడగ జంగాలు, డిప్యూటీ స్పీకర్ ని కలవడానికి అవకాశం కల్పించిన న్యాయ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్ కు మరియు వారి కుమారులు ఫిరోజ్, ఫయాజ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన బేడా బుడగజంగాలు,అయ్యా మాపై దయ ఉంచి త్వరలో మమ్మల్ని ఎస్సి జాబితాలో చేర్చాలని డిప్యూటీ స్పీకర్ గారికి విన్నవించుకున్న బేడ బుడగ జంగాలు.

## శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం.

**కొత్తపల్లి గుడిసెలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా ఆగస్టు 26:**



శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శమని, ఎలా జీవించాలి, ఎలా జీవించకూడదో శ్రీమద్రామాయణం తెలుపుతుందని, అందుకే అందరూ శ్రీమద్రామాయణాన్ని చదివితే దేశానికి, ధర్మానికి సేవచేసినవారవుతారని తెలుగు పండితులు ధార్మికోపన్యాసకులు బి. రాజా జయచంద్రన్ అన్నారు. తుగ్గలి మండలం, కొత్తపల్లి గుడిసెల గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమంలో మొదటిరోజు శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. ఈ కార్యక్రమాలు శనివారం వరకు కొత్తపల్లి గుడిసెల గ్రామంలోని శ్రీ కోదండరామాలయం నందు ప్రతిరోజు ధార్మిక ప్రవచనంతోపాటు స్థానిక భజన మండలిచే భజనలు, ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. కోదండరాముడు, మాజీ స్థానిక భజన మండలి సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎరువుల గోడౌన్లను తనిఖీ చేసిన అధికారులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**





మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియా ఆదేశాల మేరకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ విశ్వనాథ్, మరియు తాలుక సిఐ ఈశ్వరయ్య,నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు మరియు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద రావు తో కలిసి నంద్యాల యందలి ఎరువుల దుకాణాలు మరియు గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా సాయి రామ్ గోడౌన్ యందు ఎరువుల నిల్వలు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా నూనెపల్లి యందలి మురళీ కృష్ణ ఫర్టిలైజర్స్ మరియు లక్ష్మి వెంకటేశ్వర పద్మావతి ట్రేడర్స్ నందు యూరియా మరియు ఇతర నిల్వలను పరిశీలించడం జరిగింది. ఎక్కడా కూడా ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరల కి విక్రాయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తీస్కుంటామని హెచ్చరించడడం జరిగింది.

## జాతీయ ప్రతిభ పురస్కార అవార్డులకు ఎంపికైన నంద్యాల బాల అకాడమీ ఉపాధ్యాయులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:** గుంటూరు సదరన్ ప్రవేట్ లెక్చరర్, టీచర్ ఆర్గనైజేషన్, కేవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రవేట్ టీచర్స్, లెక్చరర్ కి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (టీచర్స్ డే) సందర్భముగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభ పురస్కారాలు ప్రకటించనున్నారు. ఈ జాతీయ అవార్డుకు నంద్యాల స్థానిక బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు వి.లక్ష్మీనారాయణ మరియు తెలుగు ఉపాధ్యాయులు యం.సురేష్ బాబు లకు ఈ అవార్డులు అందించనున్నారు. ఈ వేడుక ఈ నెల 31 వ తేదీన గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జాతీయ ప్రతిభ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ శ్రీ యం.జీ.వి. రవీంద్రనాద్ మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి లత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## వెంకటదాస్ కు మెప్మా పిడి

# కాగితాలవరకేనా..?

- ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చినా మొకా లడ్డుతుంది ఎవరు.
- రెండుసార్లు ఇలా జరగడానికి కారణం ఏంటి.
- మెప్మా పిడి గా వెళ్లకుండా చేస్తుంది ఎవరు.
- కొత్త ఆర్డర్ వచ్చి 18 రోజులవుతున్నా..
- మెప్మ పిడిగా బాధ్యతలు ఎందుకు తీసుకోవడం లేదు.
- రెలివింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడానికి కారణం ఏంటబ్బా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 26:**

నంద్యాల.మున్సిపల్ కార్యాలయం ఎప్పుడు ఏదో ఒక చరిత్ర సృష్టిస్తూ గిన్నిస్ బుక్ లో చేరేందుకు సమీపంలో ఉన్నట్టు తెలుస్తోంది.మున్సిపాలిటీలో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్తితి.ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ప్రమోషన్ రావడం ఆనందాన్ని ఇస్తుంది కానీ ఒక అధికారి కి ప్రమోషన్ వచ్చినా ఆ అధికారి ఆ బాధ్యత తీసుకోలేకపోతున్నారు.ప్రభుత్వం రెండుసార్లు ఆ అధికారి కి ప్రమోషన్ ఇచ్చినా కాగితాలకే పరిమితం అవుతుంది.2023 ఒకసారి 2025 రెండవసారి ప్రమోషన్ వచ్చినా ఆ పోస్టుకు వెళ్లకుండా అధికారులు మోకా లడ్డుతున్నారు.ఆ అధికారికి రిలివింగ్ ఆర్డర్ ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కానీ పరిస్థితి.ప్రమోషన్ వచ్చినా ఆ పదవిలో కూర్చోకుండా ఉండే అధికారే వెంకటదాస్.వివరాల్లోకి వెళితే ఆత్మకూరు,గిద్దలూరు తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు వెంకట దాస్.నంద్యాల మున్సిపాలిటీ గ్రేడును బట్టి వెంకట దాస్ కు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యలు చేపడుతున్నారు.నంద్యాలలో పనిచేస్తూ ఎన్నికల సమయంలో ఇతర ప్రాంతాల్లో కమిషనర్ గా విధులు నిర్వహించారు.తోటి అధికారులు,సిబ్బందితో మంచిగా ఉంటూ పని,పని అని ఆయనకు చెప్పిన పనిలో నిర్లక్షం లేకుండా చేసుకునేవారు.ప్రభుత్వం ఆయనకు 2023 లో మెప్మా పిడి గా పదోన్నతి కల్పించింది.ప్రమోషన్ రావడంతో అందరూ ఆయనను అభినందించారు.దేవుడు వారం ఇచ్చినా పూజారి కరుణించలేదు అన్న సమేత ఈయనకు అచ్చువచ్చిందేమో కానీ ప్రమోషన్ వచ్చినా అప్పటి అధికారులు రిలివింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడం తో అసిస్టెంట్ కమిషనర్ గానే కొనసాగారు.మనకు అదృష్టం ఇంతే అనుకుని కాసింత బాధపడి ఉన్న పోస్ట్ కు న్యాయం చేస్తున్నారు.ప్రభుత్వం ఇటీవల 18 రోజుల క్రితం మరో సారి మెప్మ పిడి గా ఆర్డర్స్ ఇచ్చారు.రెండవసారి మెప్మ పిడి గా రావడంతో ఎంతో ఆనందించారు కానీ నేటివరకు రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడానికి కారణం ఏంటో అర్థం కాని పరిస్థితి.ఒక అధికారికి పదోన్నతి కి మోకాలడ్డుతుంది ఎవరు అన్నది అర్థం కాని పరిస్థితి.మరో వైపు రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వడానికి ఏమైనా హస్తవాసి ఇవ్వాలో ఏమో అర్థం కానీ పరిస్థితి.

## ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**సదరన్ క్యాంపుల్లో దివ్యాంగులను ఇబ్బంది పెట్టవద్దని ఈ ఎన్ టీ వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సలహా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన దివ్యాంగులందరికి సదరన్ క్యాంపుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నెలకు రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నారని, కొందరు ఈ ఎన్ టీ వైద్యుల అలసత్వం వల్ల సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ఎలా నెరవేరుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరన్ క్యాంపుకు వచ్చే వికలాంగులను ఎందుకు తిప్పుకుంటున్నారని, స్లాట్ బుక్ చేసుకోని ఆ తేదీననే వస్తే ఎందుకు పరీక్షలు చేయడం లేదని, కడప రిమ్స్ హాస్పిటల్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఈ ఎన్ టీ డాక్టర్ ను ఎంపీ డాక్టర్ ప్రశ్నించారు. ఈ ఎన్ టీ విభాగంలో అవసరమైన ఆధునిక ఆడియో పరికరాలకు ఎంపీ నిధులు కేటాయిస్థానని, వారిని ఇబ్బంది పెట్టవద్దని, దివ్యాంగులను మీరు ఇబ్బంది పెడితే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు.ఎంపీ శబరి వెంట ఆసుపత్రిలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్ మోహన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటకృష్ణ, ఈ ఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జై బాకౌశల్, డాక్టర్ సాహెల్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల మెంబర్ ఎ. వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ.

**శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్ సౌజన్యంతో 100 విగ్రహాల పంపిణీ.**

**పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల పూజలు ప్రోత్సహించండి: డాక్టర్ రవి కృష్ణ.**




మట్టి వినాయకులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, విగ్రహాల దాత చంద్రమోహన్, లయన్స్ క్లబ్ సభ్యులు




మట్టి వినాయకులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, విగ్రహాల దాత చంద్రమోహన్, లయన్స్ క్లబ్ సభ్యులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ డిజిటల్ యజమాని,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి ల నిర్వహణలో బాలాజీ కాంప్లెక్స్ లో శ్రీరామ డిజిటల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఏమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని,మట్టి వినాయక విగ్రహాల పంపిణీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత చందా చంద్రమోహన్ , లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు,కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు ఎంపీవి రమణయ్య, శిరిగిరి రమేష్, పోసిన సుబ్బారావు,మామిళ్ల నాగరాజు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వైభవంగా జరిగిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు

# అభిరుచి మధు పుట్టినరోజు వేడుకలు..!

## జీవితంలో మరచిపోలేని...మధురానుభూతి పొందిన పుట్టినరోజు.

- రంగుల ప్రపంచానికి పరిచయం చేసిన తల్లిదండ్రులకు పాదాభివందనం.
- అభిమానులు,స్నేహితులు,మీడియా మిత్రుల ప్రేమ వెల కట్టలేనిది.
- రైతు కుటుంబంలో జన్మించి...
- జిల్లా స్థాయి నేతగా తీసుకొచ్చిన మీ మేలు మరువలేను.
- సేవతో అందరిహృదయల్లో నిలుస్తున్న" అభిరుచి " మధు.
- పుట్టినరోజు సందర్భంగా 150 కేకులు కటింగ్.
- అంగరంగా వైభవంగా అభిరుచి మధు పుట్టినరోజు వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 26:**

ప్రపంచంలో వింతలు,విశేషాలు,రంగుల ప్రపంచం చూసే భాగ్యాన్ని కల్పించిన తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. జీవితంలో మరచిపోలేని మధురానుభూతి పొందాలంటే అదృష్టం చేసుకోవాల్సిందే.కార్య కర్త స్థాయి నుంచి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కె సాధ్యమైంది.అభిరుచి మధు పుట్టినరోజు వేడుకలు అంగరంగా వైభవంగా సాగాయి.సాదారణ రైతు కుటుంబంలో జన్మించి...గ్రామీణ ప్రాంతానికే పరిమితం కాకుండా...చిన్న తనంలోనే ప్రజలు పడుతున్న కష్టాలు దగ్గరుండి చూసి చలించిపోయారూ... దేశానికి,పుట్టిన గడ్డ కు,జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,కుటుంబసభ్యులకు మంచి పేరు తీసుకొని రావాలనే తలంపు చిన్నతనంలోనే మెదిలింది.కుటుంబ ఆర్థిక పరిస్థితులు కళ్ళ ముందు కదలాడుతున్న డబ్బుతో సాధించలేనిది పడి మందికి సేవ తో చేసే సహాయం ఎప్పటికీ మరిచిపోలేరు అన్న విషయాన్ని ఆయన ప్రాణ స్నేహితుల వద్ద తెలుసుకున్నాడు.పచ్చని పొలాలు, సెల ఏరులు, గని గుంతలు,బావుల్లో స్నేహితులతో సరదాగా ఈత కొడుతూ మనసులో మాత్రం బలంగా జన్మకు సరిపోయేంత మంచి పేరు తెచ్చుకోవాలని మనసులో బరోసా పెట్టుకున్నారు.చిన్నతనం నుంచే గ్రామంలోని పెద్దలు,చుట్టూ పక్కల గ్రామాల్లో మేధావులతో పరిచయాలు పెట్టుకొని జీవితంలో అనుకున్నది సాధించడానికి ఒకొక్క మెట్టు ఎక్కేందుకు అక్కడే పునాదులు బలంగా నిర్మించుకున్నారు. తల్లిదండ్రులు,మిత్రులు ప్రోద్భలంతో అనుకున్నది సాధించే విధంగా ముందుకు సాగారు.తల్లిదండ్రులకు మించిన దైవం లేదంటారు అలాని తల్లిదండ్రుల ఆశీస్సులతో పాటు దైవం ఆశీస్సులు లభించాయి.ఒకొక్క మెట్టు ఎదుగుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ" అభిరుచి" మధు అనే బ్రాండ్ అంబాసడర్ గా పేరు తెచ్చుకున్నారు.దైవం అనుకూలించడంతో చిరు వ్యాపారం నుంచి రియల్ ఎస్టేట్,రాజకీయాల్లోకి అడుగు పెట్టారు.మొదట్లో తెలుగుదేశం పార్టీలో చేరి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల్లో ఒకరుగా పేరు తెచ్చుకున్నారు.రాజకీయంలో అనూహ్యపరిమాణాలతో బిజెపి పార్టీలో చిన్న కార్యకర్తగా చేరారు.అంతకు ముందు సేవా కార్యక్రమాలు నిత్యం పదవులు ఉన్నా లేకపోయినా తన సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు,దేవాలయాలకు,మసీదులకు,చర్చి లకు కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందించి మంచి మనసున్న మారాజు గా పేరు సంపాదించారు. బిజెపి పార్టీలో చురుకుగా పాల్గొంటూ అధిష్టానం చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడంతో అధిష్టానం దృష్టి పడడంతో తక్కువ సమయంలో ఒకొక్క పదవి ఆయన చెంతకు చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి నీ నంద్యాల కు తీసుకొని రావడంతో బిజెపి లో జోష్ పెరిగింది.కార్యకర్తలకు భరోసా కల్పించడం, ఎన్నికల ముందు గ్రామ,గ్రామాన తిరిగి బిజెపి పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలవద్దకు తీసుకొని వెళ్ళారు.అధిష్టానం ఊహించని విధంగా అభిరుచి మధు కు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంతో బిజెపి పార్టీ మరింత బలోపేతం అయింది.నూతనంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్.మాధవ్ ఎన్నికైన తర్వాత నంద్యాలకు రావడం ఆయన వాగ్దాటితో కార్యకర్తల్లో జోష్ నింపారు.అభిరుచి మధు పుట్టినరోజు నంద్యాలలో అంగరంగా వైభవంగా జరిగింది.అభిమానులు, కార్యకర్తలు,మీడియా మిత్రుల మధ్యలో కేకు కటింగ్ చేశారు.ఆయన పుట్టినరోజు కు ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు,స్నేహితులు,సన్నిహితులు భారీ సంఖ్యో పూలమాలలు, బుకె, జ్ఞాపికలు,శాలువాలు కప్పి అభిమానాన్ని చాటుకున్నారు.సేవా చేసే నాయకుడిపై ఇంత ప్రేమ ఉంటుందా అని ఆయన పుట్టినరోజు ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు.ఒక నాయకుడిపై ప్రేమ ఉంటే పదో,ఇరవయ్యో కేకులు కట్ చేస్తారు.అభిమానులు దాదాపు 150 కేకులు పైనే కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు.పార్టీలకు అతీతంగా అందరూ ఆయన పుట్టినరోజు కు అభినందనలు తెలిపారు.పాత్రికేయ మిత్రులు సైతం అభినందనలు తెలిపారు.సేవతో అందరి హృదయాలు గెలుచుకున్న అభిరుచి మధును వేదపండితులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ రంగుల ప్రపంచానికి పరిచయం చేసిన తల్లిదండ్రులకు పాదాభివందనం చేస్తున్నాను.నా జీవితంలో మరచిపోలేని, మధురానుభూతి కలిగించిన పుట్టినరోజు అని అభిప్రాయపడ్డారు. అభిమానులు, స్నేహితులు, సన్నిహితులు,మీడియా మిత్రుల ప్రేమ వెల కట్టలేనిదన్నారు.నా జన్మకు ఇంతకన్నా ఏమికావాలి ప్రతి ఒక్కరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలిపారు.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నన్ను ఇంతటి వదిన చేసిన మీ అందరికీ ఏమిచ్చినా రుణం తీర్చుకోలేని ఆనంద భాష్పాలు కార్చారు.జీవితంలో ఈ రోజు ఒక్క విషయం గ్రహించాను డబ్బుతో ఏది సాధించలేం... సేవ,ప్రేమ, ఆప్యాయత, అభిమానంతో ఏదైనా సాధించవచ్చని తెలుసుకున్నా ను.ప్రజలకు సేవ చేయడానికి ముందుంటానని అన్నారు.





























ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# ప్రకృతి ప్రేమే...

# వినాయక పూజ !

## భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

## గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

## కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడు

**నేడు వినాయక చవితి పర్వదినం**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుంది పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

-------------
----------

### భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్దలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాఃతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.

-------

### గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది. మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక



క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ ని÷-య పూజలు జరుపుతుంటారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 27 ఆగస్టు 2025

# లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే ప్రభుత్వాల పతనం తప్పదు.

## సిఐటియు మండల మహాసభల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 26:**
దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు వాటిని వెంటనే రద్దు చేయాలని లేదంటే ప్రభుత్వాల పతనం తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం స్థానిక కోట్లవారిపల్లి సిఐటియు కార్యాలయం నందు జరిగిన సిఐటియు 7వ మండల మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా రాబోవు ఎన్నికలలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మికుల సత్తా ఏమిటో రుచి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,మండల కార్యదర్శి ఎ.వి.భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,మండల కోశాధికారి బి.నాగమద్దయ్య పాల్గొని మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్




సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని,దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని,కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ఉద్యోగ,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలనికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేయాలని లేనియెడల రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను మరింత ఉధృతం చేసేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బాబయ్య,అజీపీరా,రామకృష్ణ,ఘన మద్దిలేటి తదితరులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.

## -తహాశీల్దార్ రమాదేవి.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 26:**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజిద్దామని మహానంది తహాశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మహానంది గ్రామంలో అటవీశాఖ డిఆర్ఓ హైమావతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను తహాశీల్దార్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ..ప్రకృతి హితమే పండగల పరమార్థమన్నారు. ఆయా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడటంతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరచిపోవద్దన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన జరిగే వినాయక చవితి పండుగను మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు కాకర్ల శివ, భూమా సుబ్బరామయ్య , రామచంద్రుడు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ గేటు పక్కన నిర్మించిన బస్ స్టాప్ షెల్టర్ ను వెంటనే తొలగించాలి.





## విద్యార్థి యువజన సంఘాల డిమాండ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**
నంద్యాల పట్టణంలో పొగాకు కంపెనీ వద్ద ఉన్న హెూలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ గేటు ఎదుట మున్సిపల్ అధికారులు అనధికారికంగా బస్ స్టాప్ షెల్టర్ ను నిర్మించడం జరిగిందని విద్యార్థులతో కలుపుకొని పొగాకు కంపెనీ బస్ స్టాప్ షెల్టర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్ గిరిజన విద్యార్థి సమైక్య రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ముడవత్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ.. హెూలీ క్రాస్ గర్ల్స్ హైస్కూల్ గేటు పక్కన నిర్మించిన బస్ స్టాప్ షెల్టర్ ను వెంటనే తొలగించాలని గేటు పక్కనే బస్టాప్ ఏర్పాటు చేయడం వల్ల బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కనీసం స్కూల్ ప్రిన్సిపల్ అనుమతి లేకుండా రాత్రికి రాత్రి బస్ షెల్టర్ నిర్మించడం ఎంత వరకు సమంజసమని విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉండే స్కూలు గేటు పక్కన బస్ షెల్టర్ నిర్మించడం వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని కనుక మున్సిపల్ అధికారులు నిర్మించిన బస్ స్టాఫ్ షెల్టర్ ను తొలగించి వేరే చోటికి తరలించాలని బస్ స్టాప్ షెల్టర్ తొలగించకపోతే విద్యార్థులతో కలుపుకుని మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ఆందోళనలకు దిగుతామని వారు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులతో రైతు అభ్యున్నతి చెందాలి.

## టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 26:**
ప్రస్తుతం రాష్ట్రంలో రైతన్న నష్టాల ఊబిలో ఉన్నారని గణనాథుని ఆశీస్సులతో ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అభ్యున్నతి చెందాలని మసీదుపురం తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి



శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పర్వదినాన వినాయకుడు రాష్ట్ర, మండల ప్రజలపై చల్లని చూపు చూసి పంటలు బాగా పండించాలని,సుఖ సంతోషాలతో ఉండాలని, పేదవానికి ఆకలి బాధ లేకుండా చూడాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి కూటమి ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆది దేవుడు అయినా గణపతి ఆశీస్సులు మండల, రాష్ట్ర ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, భక్తి భావంతో కులమతాలకు అతీతంగా పర్వదినాన్ని జరుపుకోవాలని, వినాయక ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి అపోహలకు పోకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిమజ్జన సమయాల్లో వినాయక కమిటీలు జాగ్రత్తలు పాటించి ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

# మట్టి వినాయకులను పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి.

## -ఉచితంగా విగ్రహాల పంపిణీ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**
“హలో నంద్యాల్” సామాజిక ప్రచారం మాధ్యమం ఆధ్వర్యంలో ఈకో గణేశ్, గ్రీన్ గణేశ్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహిస్తూ..శిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్పర్సన్, 36వా వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి నాగినీ రవి సింగారెడ్డి సహకారంతో ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని



స్థానిక బేకర్స్ పార్క్ ప్రాంగణంలో నిర్వహించారు. కేవలం 2 గంటల్లో దాదాపుగా 1000 గణేశ్ మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శిల్పా మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మ్యానేజర్ హరిలీల రిబ్బన్ కట్ ప్రారంభించి వారు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ పూర్ణిమ మాట్లాడుతూ... గో గ్రీన్ గణేష్ నినాదంతో హాలో నంద్యాల్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం హర్షించదగ్గ విషయం అన్నారు. యువతను మరియు పర్యావరణ హితాన్ని ప్రోత్సహించడంలో శిల్పా కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు, హలో నంద్యాల వారు కోరిన వెంటనే వినాయక విగ్రహాలను స్పాన్సర్ చేసిన మా శిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్పర్సన్ నాగినీ రవిసింగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. సహజ సిద్ధంగా పొలాల్లో లభించే బంక మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి. నిమజ్జనం చేసే సందర్భంలో నీటిలో ఆరు గంటల్లో పూర్తిగా ,సులభంగా కరిగిపోయే విగ్రహాలు పంపిణీ చేస్తున్న హలో నంద్యాల్ టీమ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామ సంజీవరావు, మాధవి రెడ్డి,హలో టీమ్ ప్రతినిధులు రాజా, మెహబూబ్ బాషా,అక్రమ్, చాంద్ బాషా పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో పోస్టులు భర్తీ చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:** జెన్కో ట్రాన్స్కో డిస్కో సంస్థలలో 30 సంవత్సరాలుగా నిరంతరముపనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. యేసురత్నం ఏ నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిఐటియు పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలలో కాళీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించింది. విద్యుత్ సంస్థలలో 30 సంవత్సరాలకు పైగా తక్కువ వేతనాలతో ఎక్కువ పని గంటలు పని చేస్తూ ఎలాంటి భద్రత లేకున్నా విద్యుత్ ఉత్పత్తి వితరణ సంస్థలను నడిపిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సంస్థకు వెన్నెముకగా ఉండి పని చేస్తున్నారు వారి శ్రమ వల్లనే జెన్కో ట్రాన్స్కో డిస్కం సంస్థలు నష్టాలను అధిగమించి లాభాలతో నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించి బయటి



అభ్యర్థులతో పోస్టులను భర్తీ చేయాలనుడం అన్యాయం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల సేవలను గుర్తించకపోవడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం వారి సేవా కాలాన్ని పరిగణలోకి తీసుకొని పోస్టులలో వారికి వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరానికి ఐదు మార్కుల చొప్పున ఇవ్వాలి. ట్రాన్స్కో లో డిప్లొమా పూర్తి చేసిన కాంట్రాక్టు కార్మికులను జూనియర్ ఇంజనీర్లు పోస్టులు కేటాయించాలి. పోస్టుల భర్తీ ప్రక్రియలో వయసు పరిమితిని 50 ఏళ్లకు పెంచాలి ఇప్పటికే వారు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఎస్సీలకు ఐదు సంవత్సరాలు బీసీలకు మూడు సంవత్సరాలు మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు నాన్ టెక్నికల్ పోస్టుల భర్తీలో అర్హత ఉన్న డిగ్రీ పీజీ పూర్తి చేసిన ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి మూగ దివ్యాంగ అభ్యర్థులను రేషియో ప్రకారం ప్రత్యేకంగా పోస్టులు కేటాయించి భర్తీ చేయాలి. విద్యుత్ సంస్థలలో ఖాళీ పోస్టులు అన్నిటిని సీనియార్టీ ఆధారంగా ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులతో భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వారు తెలిపారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన సేవా కార్యక్రమం.

## పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు సౌజన్యంతో. పేద దివ్యాంగులకు వినాయక చవితి పండగ సరుకుల పంపిణీ.

## మదర్ తెరిసా స్ఫూర్తితో సేవా కార్యక్రమాల నిరంతర నిర్వహణ:డాక్టర్ రవి కృష్ణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 26:**
మంగళవారం సేవా స్ఫూర్తి ప్రదాత మదర్ తెరిసా జన్మదినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు, పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు సౌజన్యంతో పేద దివ్యాంగులకు వినాయక చవితి పండుగ సరుకులు పంపిణీ చేయడం జరిగింది. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు



మదర్ తెరిసా జన్మదినోత్సవం సందర్భంగా, పోసిన సిల్క్స్ సౌజన్యంతో, పేద దివ్యాంగులకు పండుగ సరుకులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు.

ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో సేవకు ప్రతీకగా నిలిచి, ఆపన్నులకు చేయూత నిచ్చిన మదర్ తెరిసా స్ఫూర్తితో లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని డాక్టర్ రవి కృష్ణ అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం అందించే చేతులు మిన్న అనీ ప్రబోధించిన మదర్ తెరిసా మానవాళికి నిరంతర స్ఫూర్తి ప్రదాతగా చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు , ఉపాధ్యక్షులు,సేవా కార్యక్రమ దాత పోసిన సుబ్బారావు,,కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# వెంకటేశ్‌తో వివి వినాయక్ మరో సినిమా?





టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపుతున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# పరమ్ సుందరి... విమర్శలకు జాన్వీ చెక్

సిద్దార్ధ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. శ్రీదేవి కుమార్తె కావడంతోనేనా: దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పేర్కొంది. పరమ్ సుందరికి ఫ్రీ పబ్లిసిటీ: 'ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో? ఆమెనే టార్గెట్ గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది. ఏది ఏమైనా ఈ నెగివిటీ వల్ల పరమ్ సుందరి కి మంచి పబ్లిసిటీ దక్కింది.

# గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జయం రవి..

## 'దేవుడిని మోసం చేయలేరు' అంటూ భార్య పోస్ట్!



కోలీవుడ్ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తి మధ్య జరుగుతున్న విడాకుల వివాదం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఇటీవల జయం రవి తన స్నేహితురాలు, గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ విషయంపై ఆయన భార్య ఆర్తి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగానే జయం రవి, కెన్నీషా కలిసి బహిరంగంగా కనిపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో పలు ఈవెంట్లు, వివాహ వేడుకలకు జంటగా హాజరయ్యారు. అయితే ఈసారి ఏకంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లడంతో వారిద్దరి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ పరిణామంపై స్పందించిన ఆర్తి, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "ఇతరులను మోసం చేయొచ్చు. నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు. కానీ దేవుడిని మాత్రం మోసం చేయలేవు" అంటూ ఆమె రాసుకొచ్చారు. భర్త తీరును ఉద్దేశించే ఆర్తి ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు భావిస్తున్నారు.గత కొద్ది కాలంగా జయం రవి, కెన్నీషా ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో భార్య ఆర్తితో ఆయనకు విభేదాలు తలెత్తాయి. ప్రస్తుతం వీరి విడాకుల కేసు విచారణలో ఉంది. తనకు భరణంగా రూ.50 లక్షలు ఇప్పించాలని ఆర్తి కోర్టును కోరారు. తన భర్తతో వివాదాలకు కెన్నీషానే కారణమని ఆమె గతంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వారిద్దరూ కలిసి పుణ్యక్షేత్రంలో కనిపించడం, దానిపై ఆర్తి ఇలా స్పందించడం గమనార్హం.